తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం
18 సెప్టెంబర్ 2025
పేజీలు : 8



Follow :

## అమరుల త్యాగాలతోనే..

# నెరవేరిన స్వరాష్ట్ర ఆకాంక్ష

### తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో మంత్రి శ్రీధర్ బాబు






**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** అమరుల త్యాగాల ఫలితంగానే స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందని రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో మంత్రి పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావం కోసం అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించారు.సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు అని, తెలంగాణ ప్రాంతం భారత్ యూనియన్ లో విలీనమై నేటికి 77 ఏళ్లు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ దేశం మన అందరిది అనే భావన ప్రతీ ఒక్కరిలో ఉండాలని కలలు కన్న మహాత్మాగాంధీ ఆశయం, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూల నాయకత్వం, ప్రజల సుదీర్ఘ పోరాటంతో స్వతంత్ర భారతదేశం ఏర్పాటయిందని అన్నారు.

దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో మునిగిపోతే బ్రిటన్ పార్లమెంటు ఆమోదించిన ఇండిపెండెన్స్ యాక్టు కారణంగా హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్యానికై ఇంకా పోరాడాల్సి వచ్చిందని,ఇండియా ఇండిపెండెన్స్ యాక్టు ప్రకారం హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉంటుందని నిజాం రాజు ప్రకటించారని తెలిపారు.నిజాం నిరంకుశ పాలనలో భూస్వామ్య, జాగీర్దారీ విధానం, వెట్టిచాకిరి, బలవంతపు పన్నుల వసూళ్ళు, రజాకార్ల దాష్టికం, ఆగడాలతో తెలంగాణ ప్రజలు మిగతా 5లో

# స్వచ్ఛ భారత్ - శుభ్రతే ఆరోగ్యం

- ✧ ప్లాస్టిక్ తగ్గించండి ..పర్యావరణాన్ని కాపాడండి..
- ✧ నా వీధి - నా బాధ్యత
- ✧ పట్టణం శుభ్రంగా ఉంటే.. మనం ఆరోగ్యంగా ఉంటాం..



**మణుగూరు, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** పరిసరాల పరిశుభ్రత వల్లే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ టీ ప్రసాదరావు అన్నారు. బుధవారం స్వచ్ఛ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ రోజు నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు స్వచ్ఛ మహోత్సవ కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకో గంట పరిశుభ్రతపై శ్రద్ధ వహించగలిగితే ప్రతి పల్లె ప్రతి పట్టణం ఎంతో పరి శుభ్రంగా ఉంటుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జన చేయకుండా స్వచ్ఛ భారత్ ద్వారా మరుగుదొడ్లు నిర్మించారు. వాటిని ఉపయోగించేలా చేయడం.. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల ఆ ప్రాంతమంతా అశుభ్రంగా ఉంటుంది

ప్రతి ఇంటికి బ్లూ, గ్రీన్ డబ్బాలు పంపిణీ చేయడం జరిగింది. వాటిని ఎవరు సరిగ్గా ఉపయోగించటం లేదు. మిగతా 3లో

# పేదల సంక్షేమం మహిళా ఆరోగ్యంలకు పెద్ద పీట

### మంత్రి పొంగులేటి..



**పాలేరు సెప్టెంబరు (17) జనంసాక్షి :** పేదల సంక్షేమం మహిళా ఆరోగ్యం లకు పెద్ద పీట వేస్తున్నట్టు. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ సమాచార గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరుమలాయ పాలెం గ్రామంలో కమ్యూనిటీహెల్త్ సెంటర్ స్వస్థ్ నారి స్వశక్త పరివార అభియాన్ కార్యక్రమంలో పాల్గొని అదే కార్యక్రమంలో కల్యాణ లక్ష్మీచెక్కులు 21మందికి పంపిణీ చేశారు 1.50కోట్ల వ్యయంతో తిరుమలయపాలెం నుండి ములకలపల్లి వంతెన వరకు అప్రోచ్ రోడ్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం పెద్ద పీట వేస్తున్నట్టు మారుమూల ప్రాంతాల మహిళా లకు విద్య వైద్య రంగాల కుఇందిరమ్మ ప్రభుత్వం సానుకూల న నగ ఉందని పెదలకు వైద్యం ఎప్పుడూ అందుబాటులోకి ఉండాలని చెప్పారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వైద్య. అధికారులు రెవెన్యూ అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలతోనే నెరవేరిన స్వరాష్ట్ర ఆకాంక్ష

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో మంత్రి శ్రీధర్ బాబు



తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు.నిప్పు రవ్వ అడవిని అంటుకున్నట్టు చిన్న చిన్నగా మొదలైన నిజాం వ్యతిరేక పోరాటం తెలంగాణ మొత్తం వ్యాపించిందని రైతులు, మహిళలు, సకల జనులంతా ఏకమై ఆయుధాలు ధరించి, హైదరాబాదు సంస్థానాన్ని భారత యూనియన్లో విలీనం చేయాలని సాయుధ పోరాటం ఉధృతం చేశారని అన్నారు.హైదారాబాద్ రాష్ట్రంలో ప్రజలపై రజాకార్లు, జమీందార్ల దాడులు పెరుగుతున్నాయని గ్రహించిన అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయాలని నిజాంకు రాయబారం పంపారని తెలిపారు.తమ సంస్థానాన్ని భారత్ లో విలీనం చేసేందుకు నిజాం అంగీకరించకపోవడంతో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం రంగంలోకి దిగిందని,దీనినే ఆపరేషన్ పోలో అని పిలిచారని తెలిపారు.ఓ వైపు సాయుధ పోరాటం, మరోవైపు భారత సైన్యం రంగంలోకి దిగడంతో చేసేదేమిలేక అప్పటి నిజాం భారత యూనియన్లో విలీనానికి అంగీకరించి 17 సెప్టెంబర్, 1948 సాయంత్రం డెక్కన్ రేడియోలో ఇండియన్ యూనియన్లో చేరుతానని నిజాం ప్రకటించారని అన్నారు.

అదే సమయంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్ పేరుతో తెలుగు రాష్ట్రాలను కలపాలనే రాజకీయ ప్రతిపాదన ఒకటి ప్రారంభమైందని,ఇక్కడ జరిగిన భాషోద్యమాలు, రాజకీయ ఉద్యమాలు, ప్రజా ఆకాంక్షమేరకు ఆంధ్రరాష్ట్రం, హైదరాబాదు రాష్ట్రాలను కలిపి ఆంధ్రప్రదేశ్ ను ఏర్పాటు చేసిందన్నారు.దీంతో 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రారంభమయ్యిందని,తదుపరి ఏర్పాటు చేసిన జోనల్ వ్యవస్థ తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కాంక్షను తీర్చలేదని, అన్యాయాలను ఆపలేకపోయాయని ఫలితంగా తెలంగాణ మలిదశ ఉద్యమం ప్రారంభమై 2011 నుండి తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి నాయకత్వంలో తెలంగాణ విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు, తీవ్ర ఉద్యమం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యోగులు, కార్మికులు తమ ఉద్యోగాలను ఫణంగా పెట్టి 42 రోజుల పాటు సకలజనుల సమ్మె చేశారని, సోనియాగాంధీ తెలంగాణ బిడ్డల త్యాగాలను, పోరాటాలను చూసి చలించిపోయి రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమమం చేస్తూ 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదే అని,అమరులత్యాగం వెలకట్టలేనిదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిపిన మహోద్యమంలో అమరులైన తెలంగాణ బిడ్డలందరికి నివాళులు అర్పిస్తున్నానని,వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల పట్ల మిక్కిలి గౌరవాన్ని ప్రకటిస్తూ ఇటీవల కోఠి మహిళా విశ్వ విద్యాలయానికి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయంగా నామకరణం చేయడం జరిగిందని, హ్యాండ్ లూమ్ టెక్నాలజీ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నదని, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలలో కొత్త ఉద్యోగకల్పన కోసం జాబ్ క్యాలెండర్ ను ప్రకటించడం జరిగిందని చెప్పారు.ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్ళి ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించుటకు మండల ప్రజా పరిషత్, మునిసిపల్ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరగిందని తెలిపారు. ప్రజల సమస్యలు వెనువెంటనే పరిష్కరించే సౌలభ్యం కొరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజా దర్బార్ ను, జిల్లాస్థాయిలో ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణి వినతుల స్వీకరణతో పాటు వేగంగా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.జిల్లా మహిళలలందరికీ మహాలక్ష్మి పథకం క్రింద ఇప్పటివరకు మొత్తం 3 కోట్ల 69 లక్షల మంది మహిళా ప్రయాణికులు ఉచిత ప్రయాణాన్ని పొంది రూ.205 కోట్ల 73 లక్షల మొత్తాన్ని ఆదా చేసుకోవడం జరిగిందని చెప్పారు.మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో 4 లక్షల 5 వేల 898 మంది వినియోగదారులకు 5 లక్షల 52 వేల 43 సిలిండర్లు పంపిణీ చేయగా, సబ్సిడీ మొత్తం రూ.15 కోట్ల 26 లక్షలు లబ్దిదారులకు అకౌంటు ద్వారా జమ చేయబడినట్లు తెలిపారు.వానాకాలం 2025లో సాగు యోగ్యమైన ప్రతి ఎకరానికి రూ.6 వేలు చొప్పున 2 లక్షల 87 వేల 234 మంది రైతుల ఖాతాలోకి రూ.366 కోట్ల 50 లక్షలు జమ చేసినట్లు చెప్పారు.సూర్యాపేట జిల్లాలో ఒక లక్ష 27 వేల 269 మంది రైతులకు రూ.1005 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో 2024-25 ఫాలసీ సంవత్సరంలో ఇప్పటి వరకు 787 మంది చనిపోయిన రైతుల నామినీలకు రూ.39.35 కోట్ల రూపాయలు చెల్లించనట్లు తెలిపారు.జిల్లాలోని హుజూర్ నగర్, కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గాలలో నూతనంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు.అంచనా విలువ ఒక్కంటికి రూ. 200 కోట్ల చొప్పున మొత్తం రూ. 600 కోట్లు మంజూరైనట్లు చెప్పారు.హుజుర్ నగర్ లో యువతకు ఉపాధి కోసం శిక్షణ ఇచ్చేందుకు రూ.22 కోట్ల 16 లక్షలు ప్రభుత్వ ఐటీఐ మంజూరు చేయబడిందని, దీనిలో రోబోటిక్స్, ఎలక్ట్రిక్ వెహికల్, సిఎన్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ మొదలైన సాంకేతిక కోర్సులు అందించబడతాయని ప్రకటించారు.జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు చొప్పున 14 వేలు మంజూరు చేయబడి ఇప్పటివరకు 12,868 అనుమతులు పొంది 3,549 గృహములు మొదలై వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నట్లు చెప్పారు.రూ.30 కోట్లు లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు ఒక లక్ష 84 వేల 530 మంది లబ్ధిదారులకు జనవరి2025 నుండి ఆగష్టు 2025 వరకు రూ.45 కోట్ల 50 లక్షలు సబ్సిడీతో ఉచిత కరెంటు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.ఒక లక్ష 46 వేల 18 మంది పెన్షన్ దారులకు 2025-26లో రూ.130 కోట్ల 27 లక్షలు ప్రభుత్వం సామాజిక భద్రత పథకం ద్వారా పెన్షన్లు అందిచడం జరుగుతుందన్నారు.ఈ ఏడాది కాలంలో 21 వేల 641 మందికి శస్త్ర చికిత్సలు అందించగా ఇందుకు గాను రూ.61 కోట్ల 30 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో 2024-25 యాసంగి నందు 7 వేల 266 మంది రైతుల వద్ద మొత్తం 50 వేల 816 మెట్రిక్ టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేసి రూ. 25 కోట్ల 41 లక్షల వ్యయం గల బోనస్ ను రైతుల ఖాతాలో జమ చేయుట జరిగిందన్నారు.జిల్లాలో 3 లక్షల 58 వేల 788 ఆహారభద్రతా కార్డుదారులకు ప్రతి నెలకు సాధారణంగా 6 కేజీల సన్న బియ్యం ఇస్తుండగా, ఈ నెలలో 6,660 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణి చేసినట్లు తెలిపారు.ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 42 వేల 279 కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరిగిందన్నారు.71 వేల 709 సభ్యులు పేర్లను చేర్చడం జరిగిందన్నారు.రూ.1450 కోట్లతో ముక్త్యాలబ్రాంచ్ కెనాల్, రూ.173 కోట్లతో జవహర్ జనపహాడ్ బ్రాంచ్ కెనాల్, రూ.394 కోట్లతో రాజీవ్ గాంధీ ఎత్తి పోతల పథకము, రూ.34 కోట్లతో బెట్టె తండా ఎత్తిపోతల పథకం, రూ. 48 కోట్లతో రెడ్లకుంట ఎత్తిపోతల పథకం, రూ.244 కోట్లతో పాలేరు వాగు ఎత్తిపోతల పథకం, రూ.54 కోట్లతో రాజీవ్ శాంతి నగర్ ఎత్తిపోతల పథకం, రూ.38 కోట్లతో నక్కగుడెం ఎత్తిపోతల పథకం, రూ.8 కోట్లతో ఆర్-9 ఎత్తిపోతల పథకాలు మంజూరై, ఈ పనులు పురోగతిలో ఉన్నవాని అన్నారు. జిల్లాలో 2025-26 సంవత్సరములో 43 పరిశ్రమలు 74 అనుమతులు పొంది రూ.91 కోట్ల 67 లక్షల పెట్టుబడి తో 385 మందికి ఉపాధి కల్పించబడుచున్నవని తెలిపారు.పోలీసు ప్రజా భరోసా కార్యక్రమము జిల్లా వ్యాప్తంగా అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలగు మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు బరోసా, ఇందిరమ్మ ఇండ్లు మరియు చేయూత పథకాల అమలుకొరకు కృషి చేస్తూ సూర్యాపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అమరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు.విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి విద్యార్థులచే మంత్రి ఫోటోలు దిగుతూ వారిని ప్రోత్సాహించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె.నరసింహ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్,అదనపు కలెక్టర్ సీతారామారావు,అదనపు ఎస్పి జనార్దన్, నరసింహ చారి,ఆర్డీఓ వేణుమాధవ్,జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# స్వచ్ఛ భారత్ – శుభ్రతే ఆరోగ్యం

తడి చెత్త పొడి చెత్త వేరుచేసి ఇవ్వమని గ్రామపంచాయతీ, మునిసిపాలిటీ సిబ్బంది పలుమార్లు చెప్పిన ప్రజల్లో మార్పు రావడం లేదు. మన ఇంటి ముందుకే చెత్త బండి వచ్చిన కూడా కాలువల్లో రోడ్లపైన చెత్త వేస్తున్నారు. ఇలా చేయడంవల్ల అనారోగ్యానికి గురవుతున్న పరిస్థితి ప్రజలు గ్రహించటం లేదు.. ప్లాస్టిక్ నిషేధించినప్పటికీ వాటి వాడకం తగ్గటం లేదు. ప్లాస్టిక్ వాడకం వల్ల మనుషులకు కాలుష్య సంబంధిత జబ్బులు, జంతువులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రతను పాటించటం మన బాధ్యతగా భావించి శుభ్రత గురించి అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పరిశుభ్రతపై రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

### నా వీధి నా బాధ్యత




నా వీధి నా బాధ్యత అనే విధంగా కాలనీ గ్రామం పట్టణాలలో వారంలో ఏదో ఒక రోజు స్వచ్ఛత కోసం శ్రమదానం చేయగలిగితే ప్రతి కాలనీ ఎంతో పరిశుభ్రంగా ఆరోగ్యకరమైన ప్రాంతంగా మారుతోంది. దీంతోపాటు మన పరిసరాలలో బహిరంగ మలవిసర్జన చేయడం, ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయటం గమనిస్తే అలాంటి వారికి అవగాహన కల్పించాలి. మనకెందుకులే అనే ధోరణి మారాలి. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే పద్ధతిని అలవాటు చేసుకోవాలి. అలా చేసినప్పుడే మన కుటుంబం మన గ్రామం ప్రజలందరూ ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు.

**– తహసిల్దార్ అద్దంకి నరేష్**

### ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి:



ప్లాస్టిక్ వినియోగం వల్ల భూసారం తగ్గి కాలుష్యం పెరుగుతోంది. ఇవన్నీ ఎవరో వస్తారు చేస్తారు అనే భావన మనలో ఉండకూడదు. మనం ఉపయోగించే వస్తువులను ఎంత బాధ్యతగా వాడుతామో.. వాడిన తర్వాత మిగిలిన వ్యర్థాలను కూడా అంతే జాగ్రత్తగా చెత్త బుట్టలో వేయాలి. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం వల్ల దోమలు ఈగలు, పాములు వంటి కీటకాలు వృద్ధి చెందుతాయి. బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన వల్ల డెంగ్యూ టైఫాయిడ్ కలరా వంటి వ్యాధులు వస్తాయి. మన వల్లే మనం అనారోగ్యానికి గురవుతున్నామనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహిస్తే మన గ్రామం మన దేశం పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన ప్రాంతంగా తయారవుతోంది.

**– ఎంపీడీవో తెల్లూరి శ్రీనివాసరావు.**

## మరుగున పడిన కాంగ్రెస్ స్వాతంత్ర సమర యోధుల చరిత్ర

**పాలేరు సెప్టెంబరు (17) జనంసాక్షి:** మరుగున పడిన కాంగ్రెస్ స్వాతంత్ర సమరయోధుల చరిత్ర ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోకమ్యూనిస్టు లకు ధీటుగా కాంగ్రెస్ నేతలు కూడా నిజాం కు. వ్యతిరేకంగా పోరాటం చేశారు జమలాపురం కేశవరావు.బొమ్మకం టి సత్యనారాయణ రావు హయ గ్రీవ చారి దశరథ రంగాచార్య పండిట్ రుద్రదేవ్ తీగల హను మంతరావు పింగళి తిరుమలరావు లాంటి ఎందరో యోధులు ఇల్లు వాకిళ్లు వదిలి ప్రాణాలకు తెగించి పోరాటం చేశారు నిజాం సైన్యం రజాకార్లు పగటి పూట ఊర్లలో తిరుగుతూ ఆడవారి మాన ప్రాణాలు తీస్తూ భయభ్రాంతులకు గురిచేసేవారు.

రాత్రి సమయం లో కమ్యూనిస్టు ల పేరు చెప్పి కొంత మంది ఇండ్లు దోచటం ఇండ్లు తగల బెట్టడం సామాన్యుల ను నిద్ర లేకుండా చేసేవారు ఆ సమయంలో ఉమ్మడి నల్గొండ వరంగల్ జిల్లాలోని వారిని నిజాం ప్రభుత్వం ఆవల యూనియన్ ప్రభుత్వం లో పొలంపల్లి సిరిపురం.నేలమర్రి ప్రాంతంలో శరణార్థుల క్యాంపు లు ఏర్పాటు చేసి ఆ క్యాంపు ల ఇంచార్జీ గా తీగల హనుమంతరావు ఉండి ప్రజల మానప్రాణాలను.కాపాడారు క్యాంప్ లో చేరిన యువత కు ట్రైనింగ్ ఇచ్చి వాలంటీర్ లుగా తయారు చేశారు దమ్మాయిగూడెం ప్రాంతంలో ప్రభుత్వం అధికారుల బస్ నిరుద్రదేవ్ మదన్ లతో కలిసి హనుమంతరావు తగలబెట్టిన సంఘటనలు.ఎన్నో ఉన్నాయి వీరంతా అజ్ఞాత ము లో ఉండి ఎన్నోపోరాటాలు. చేశారు అంతే గాని పదవుల కోసం డబ్బు కోసం ఏనాడు ఆశ చూపలేదని క్యాంపు ఇంచార్జీ క్యాంపు పని చేశారని సంతకం చేస్తే స్వాతంత్ర సమరయోధుల. డబ్బులకు. అర్హులు ఆసమయంలో కూడా క్యాంపులో.పనిచేసిన.వారికి. మాత్రమే అర్హుల సంతకం చేసిన.నిస్వార్థ. వ్యక్తి తీగల హనుమంతరావు కానీప్పుడు ఏక కుటుంబం భజన కులాల పేరు చెప్పుకొని. మతాల పేరు. చెప్పుకొని స్వార్థం రాజకీయాలు డబ్బు.సంపాదేనే ధ్యేయంగా పని చేస్తున్న నాయకులు ఇప్పటి. పరిస్థితుల.చూసి వారి.ఆత్మలు తల్లడిల్ల వచ్చు..



## కల్లూరు తెలంగాణ గ్రామర్ స్కూల్ లో నూతన సైన్స్ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**కల్లూరు సెప్టెంబర్ 17(జనం సాక్షి)**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో గల తెలంగాణ గ్రామర్ స్కూల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ , కంప్యూటర్ ల్యాబ్ను ప్రముఖ ఆస్పత్రి నిర్వాహకులు వైద్యులు డా. రాధా కృష్ణమూర్తి , పాఠశాల వైస్ చైర్మన్ పసుమర్తి చందర్ రావు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్. రాధా కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రవేత్తలలా ఆలోచించి, నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. పసుమర్తి చందర్ రావు మాట్లాడుతూ ఆధునిక సౌకర్యాలతో రూపొందిన సైన్స్ ల్యాబ్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాలలో మరిన్ని సదుపాయాలను అందించేకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ జానిమియా కరెస్పాండెంట్ రంజిత్ రెడ్డి అకడమిక్ డైరెక్టర్ కేశవ రావు , ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ తమ సందేశంలో విద్యార్థుల శాస్త్రీయ అభివృద్ధి కోసం ల్యాబ్ ఎంతో ఉపయోగకరమని, పాఠశాల విద్యార్థులు మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోకటి సురేష్ కు నివాళులు అర్పించిన మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు



**ఖమ్మం, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**

కాంగ్రెస్ సీనియర్ నాయకులు రోకటి సురేష్ దశదిన కర్మకు హాజరయ్యి నివాళులు అర్పించిన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు, మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు. ఈ సందర్భంగా వల్లాల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో శెట్టి రంగారావు మాట్లాడుతూ జూలురుపాడు మండలం పాలకొల్లు గ్రామానికి చెదిన కీర్తి శేషులు రోకటి వీరయ్య కుమారుడు రోకటి సురేష్ వారి తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని అనేక పదవులను చేసి గ్రామ ప్రజలను మరియు మండల, నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో వుండేవారని రోకటి సురేష్ మరణం మనందరిని కలచివేసిందని వారికి జోహార్లు అర్పిస్తు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్న అని అయన అన్నారు. జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తా సీతారాములు,బి ఆర్ ఎస్ నాయకులు వెంకట్ లాల్, మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డు చైర్మన్ కనిశెట్టి నర్సయ్య,యాసా రామారావు, పోతగాని వెంకట రమణ, రోకటి శ్రీను ,వడ్డే వెంకట నారాయణ, బండి లక్ష్మినారాయణ, గుండేటి రాంబాబు,అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు పాల్గొన్నారు.



## టీకా కార్యక్రమం పరిశీలించిన జిల్లా వాక్సిన్ మేనేజర్ సి. హెచ్. వి. రమణ

**కల్లూరు సెప్టెంబర్ 17(జనంసాక్షి)**

కల్లూరు మండలంలోని కల్లూరు, బత్తులపల్లి, చెన్నూరు గ్రామాలలో ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించిన టీకా కార్యక్రమంను, టీకాల నిల్వ కేంద్రాన్ని, రికార్ధులను జిల్లా వ్యాక్సినేషన్ మేనేజర్ సిహెచ్ వి రమణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు వైద్య సిబ్బందికి తగుసూచనలు సూచించారు. అర్హులైన గర్భిణీలను, చిన్నారులను గుర్తించి సరైన సమయంలో సక్రమంగా టీకాలు వేస్తూ నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని అదేవిధంగా ఈనెల17 తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించే "స్వస్థ నారి స్వసక్త పరివార్ అభియాన్ " కార్యక్రమంలో కూడ డ్రపౌట్స్, లెఫటోట్స్ గుర్తించి టీకాలు వేసి యువిన్ పోర్టల్లో నమోదు చేయాలనీ అదే విధంగా మహిళా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యాధికారులు డాక్టర్ నవ్యకాంత్, డాక్టర్ తబుసుమ్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్.ఓ.రాణి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయ హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్,హెచ్. ఈ.ఓ. టీ.వీ. సత్యనారాయణ, ఫార్మసిస్ట్ నవీన్ కిరణ్,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ వారోత్సవాలు

మణుగూరు, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):

సరైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ జయలక్ష్మి అన్నారు. బుధవారం పోషణ వారోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పోషణ మాసంలో భాగంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 16 వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. ప్రతి తల్లి పిల్లలకు పోషకాహారం అందించడం వల్ల ఆరోగ్యంతో పాటు ఎదుగుదల కూడా ఉంటుందన్నారు. చిన్నారులకు పోషకాహారం తో పాటు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించడానికి చర్యలు తీసుకోవడం.జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గిస్తూ, చక్కెర, ఉప్పు, నూనె వాడకాన్ని పరిమితం చేయాలని ప్రజల్లో అవగాహన కల్పించడం.శిశువులు చిన్న పిల్లలలో పోషక ఆహారపు అలవాట్లు అలవరచేలా చేయడం.పోషకాహార మిషన్లో పురుషుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.వోకల్ ఫర్ లోకల్" నినాదంతో గ్రామీణ ఉత్పత్తులను ప్రోత్సహించి ఆత్మనిర్భరతను పెంపొందించడం.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఆరోగ్యాన్ని మెరుగుపరచే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఇవి మాత్రమే కాకుండా, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెగా హెల్త్ క్యాంపులను నెలరోజులపాటు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ సత్యవతి,భద్రమ్మ, పద్మ, బి సి నాగేశ్వరరావు, అంగన్వాడీ టీచర్స్ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



జనంసాక్షి

# వైద్యశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలని భర్తీ చేయాలి

❍ సీజనల్ వ్యాధులను నివారించి, వైద్యశిబిరలు ఏర్పాటు చేయాలి ❍ ప్రైవేట్ హాస్పిటల్ దోపిడీని అరికట్టాలి
❍ ఇల్లందులో మెడికల్ కాలేజిని ఏర్పాటు చేయాలి ❍ పివైఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన

**టేకులపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ప్రభుత్వ వైద్యశాఖలో ఉన్న సమస్యలని, ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఏజెన్సీ గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలని కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమంకి ప్రగతిశీల యువజన సంఘం కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు చింత నరసింహారావు అధ్యక్షత వహించగా, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి లు పర్సిక రవి, నోముల భానుచందర్ లు మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాలో ఖాళీగా ఉన్న డాక్టర్, నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, పార్మాసిస్ట్ ఉద్యోగాలని వెంటనే భర్తీ చేయాలనీ, సీజనల్ వ్యాధులను నివారించాలని, ప్రైవేట్ హాస్పిటల్ దోపిడీ ని నివారించాలని, గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని , నూతన పీహెచ్సీ లను ఏర్పాటు చేయాలనీ, ఇల్లందులో వంద పడకల ఆసుపత్రిని వెంటనే పూర్తి చేయాలనీ, ఇల్లందుకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యల తో కూడిన వినతిపత్రంను జిల్లా సూపరిడెంట్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల





యువజన సంఘం కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి మోతిలాల్, రావూరి ఉపేందర్, తాటి రమేష్ బానోత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం చైర్మన్‌గా "యార్లగడ్డ "

## నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**బోనకల్, సెప్టెంబర్ 17, (జనంసాక్షి):** శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానాల ధర్మకర్తల మండలి చైర్మన్ గా యార్లగడ్డ శ్రీనివాసరావు బుధవారం ఉదయం శివుని ఆలయంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా క్షేత్ర సాంప్రదాయం పాటిస్తూ శ్రీను మండలి సభ్యులతో కలిసి శంభు లింగేశ్వర స్వామిని దర్శించు కున్నారు. ఆలయ మహాద్వారం దేవాదాయ శాఖ అధికారులు నూతన సభ్యులందరికీ స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజ స్థంభం వద్ద శాఖ అధికారులు శ్రీనివాస రావు తో ప్రమాణం చేయించారు. అనంత రం ఆయన పరమేశ్వరుడిని దర్శించుకోగా పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటే శ్వరరావు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మరీదు తిరుపులు మిగతా నాయకులతో కలసి చైర్మన్ మరియు సభ్యులందని శాలువతో సన్మానించారు. అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులుగా బాణోత్ జ్వాల, వరికుటి వెంకటి, పాసంగులపాటి అనిల్, మోదుగు మరియమ్మ, ఆచార్య పిప్పర్లపాటి వెంకటేశ్వర్లు లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతుగా అహర్నిశలు పాటుపడతామని తెలిపారు. పదవి ప్రమాణ స్వీకారం చేసిన వారికి పలువురు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి దుర్గారావు, తోటపల్లి స్వామి, గుండపనేని సుధాకర్ రావు, బీపీ నాయక్, పోటు వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, పాసంగుల పాటి కోటేశ్వరరావు,చేబ్రోలు వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, యార్లగడ్డ కృష్ణయ్య, మోర్ల వంశీ, గుగులోత్ వేణు, గాలి రాము, అంతోటి వెంకటేశ్వర్లు, జయకుమారి, హైమవతి, వరలక్ష్మి, అరుణ్, అంజయ్యా, సంజీవరావు, శ్రీకాంత్, సాయినాథ్ లు పాల్గొన్నారు.





## ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి

వైద్యాధికారి పున్నా నాగిని

**నేరేడుచర్ల( జనంసాక్షి ):** సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఆరోగ్య మహిళ శక్తి వంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా మహిళల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి అవసరమైన ప్రత్యేక వైద్య నిపుణుల చేత వైద్య పరీక్షలు చేపించుట మహిళా ఆరోగ్యాన్ని కాపాడటం కొరకు ఈ కార్యక్రమం సమావేశం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి పున్నా నాగిని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 18న డాక్టర్ సాయి గణేష్ రంజిత్ చిన్న పిల్లల ప్రత్యేక నిపుణులు,23 న,డాక్టర్ సౌమ్య స్త్రీ వైద్య నిపుణులు 26 న డాక్టర్ అయేషా ఫాతిమా చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు, అక్టోబర్ 1న డా. తేజ స్వరూప చర్మ వైద్యు నిపుణులు వస్తున్నారు కావున అందరూ. ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొనగలరని తెలిపారు.

# వివాహిత అనుమానాస్పద మృతి

## - పూర్తిస్థాయి విచారణ చేస్తున్నాం - ఎస్సై మేడా ప్రసాద్

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మడలం సారపాక పంచాయతీ పరిధిలో మసీదు ఏరియాలో వివాహిత మహిళ మృతి చెందగా అనుమానాస్పద మృతిగా ఎస్ఐ మేడా పసాద్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గత పది సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న పింగళి శ్రీనివాస్, నవ్య శ్రీ దంపతులకు ముగ్గరు పిల్లలు కలిగి ఉన్నారు. భర్త శ్రీనివాసరావు ఐటీసీలో కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నాడు. గత రాత్రి 12 గంటల సమయంలో భార్య నవ్య శ్రీ (28)కు అనారోగ్యంగా ఉందని వైద్యశాలకు తీసుకెళుతున్నట్టు భార్య తరపు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వారు ఉదయం వచ్చి భద్రాచలం ఓ ప్రైవేటు వైద్యశాలకు వెళ్లి పరీక్షించగా కూతురు చనిపోయిందని నిర్ధారించుకుని తండ్రి కత్తి తిరుపతయ్య తన కూతురి మృతిపై ఆమె భర్త శ్రీనివాస్ పై అనుమానం ఉందని బుధవారం ఫిర్యాదు చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మృతదేహాన్ని భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించామని ఎస్ ఐ మేడ ప్రసాద్ పేర్కొన్నారు.

# సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీలో న్యూ డెమోక్రటిక్ పార్టీల వీలినం సభ పోస్టర్ ఆవిష్కరణ

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్ పిలుపు**

**కామేపల్లి,సెప్టెంబర్ 17(జనం సాక్షి):** కామేపల్లి: మండల కేంద్రంలోని తాళ్ల గూడెం గ్రామ సెంటర్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో విలీన సభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కామేపల్లి.కారేపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భారత దేశంలో అనేక అసమనతలు కొనసాగు తున్నాయి ముఖ్యంగా ఆకలి పేదరికం నిరుద్యోగ తాండ ఇస్తుంది దేశంలో 140 కోట్లకు పైగా ప్రజలు జీవిస్తున్నారు భారతదేశం ఒక ఈ భిన్నమైన వంటిది దేశం దేశంలో అనేక మతాలు కులాలు సాంప్రదాయాలు భాషలో సంస్కృతులు కలిగి ఉన్నాయి. భారతదేశంలో నూటికి 70 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు మనది వ్యవసాయ దేశం వివిధ సామ్రాజవాదుల అధిపథ్యం గల అర్థవలస అర్థ భూస్వామ్య దేశం పాలకులు ప్రజలపై కొనసాగిస్తున్న నిరంకుశ పాలన ధమనకాండానికి వ్యతిరేకంగా అనేక ప్రజ పోరాటాలు ముందుకు వచ్చాయి తెలంగాణ సాయుధ రైతంగా పోరాట నక్సల్బరీ శ్రీకాకుళం గోదారిలోయ ప్రతిఘటన పోరాటాలు భూమి బుద్ధి విముక్తికై సాగిన ఇలా అనేక ఉద్యమాలు వచ్చాయి ప్రధానంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో గోదారిలోయ పరివాహక ప్రాంతాల్లో విప్లవ కారుల నాయకత్వంలో అనేక ఉద్యమాలు అధిక వడ్డీలు తాండ మాణికులకు వ్యతిరేకంగా పాలేర్ల సమస్యలు ఎట్టి చాకిరిని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు వచ్చాయి ఏజెన్సీ ప్రాంతం ముఖ్యంగా గోదారిలోయ పరివాహక ప్రాంతాల్లో ఆదివాసులను ఇతర పేదలను సమీకరించి 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములను కొట్టించి ప్రజలకు సాధించి పెట్టిన చరిత్ర విప్లవకారులకు ఉన్నది



భూస్వామ్యులకు పెత్తందారులకు పేత్రికంగా పెట్టి చాకిరి ఈముక్తికి నిర్మూలన అరికట్టిన భూస్వాముల ప్రభుత్వ భూములను ప్రజలకు పంచిపెట్టడం జరిగింది. ఈ పోరాట కాలంలో అనేక మంది విప్లవకారులు అమృతం పొందారు అమరులకు అరుణ దయ జోహార్లు అర్పిస్తూ వీలిన సభ : తేదీ24-09-2025 బుధవారం నాడు స్థలం: కామ్రేడ్ ఎస్కే ముత్తర్ పాషా నగర్ క్రీడా మైదానం,గాంధీ సెంటర్ బయ్యారం లో జరుగును దేశంలో పాలకులు కొనసాగిస్తున్న అక్రమాలకు దౌర్జన్యాలకు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ప్రతి ఘటన పోరాటాలు సాగించవలసిన అవసరం ఎంతైనా ఉంది ఇందులో భాగంగానే నిజమైన విప్లవకారులు ఐక్యం కావలసిన అవసరం ఉన్నది అని తెలియజేస్తూ 2025 సెప్టెంబర్ 24 భయారామ్ లో జరిగే రెండు విప్లవ సంస్థల విలీన సభలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షా దేశ వన రులు సంపదలు పిరికేడు మంది కార్పొరేట్ శక్తులకు ముఖ్యంగా ఆదాని అంబానీ లాంటి వాళ్లకు దోచి పెట్టడానికి కాగా పేరుతో మధ్య భారతంలో ఆదివాసులు మావోయిస్టులపై దాడులు హత్యలకు పాల్పడుతున్నారు ఇప్పటికే 600 మంది పైగా చనిపోయారు నరేంద్ర మోడీ అమిత్ షా తక్షణమే ఆదివాసీలు మావోయిస్టులపై కూర్చున్న మరణకాండను ఆపాలని కగా పేరుతో జరిగే మరణ హెూమాన్ని నిలిపివేయాలని ఆశిస్తులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు జరుపల రామ్ సింగ్.సుంకరి బుచ్చయ్య. దంతాల నారాయణ. అజ్మేరా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల త్యాగాలతోనే తెలంగాణ విలీనం

- చరిత్రను వక్రీకరిస్తే జాతి క్షమించదు
- పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం
- తెలంగాసాయుధపోరాట వార్షికోత్సవ సభలో బాగం
- ఖమ్మంలో కదం తొక్కిన సి.పి.ఐ శ్రేణులు



**ఖమ్మం, (జనంసాక్షి) :**
కమ్యూనిస్టుల త్యాగాలతోనే భారతదేశంలో తెలంగాణా విలీనమైందని ఇందులో మరో అభిప్రాయానికి తావులేదని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు స్పష్టం చేశారు. తెలంగాణ పోరాట చరిత్రను, కమ్యూనిస్టుల త్యాగాలను వక్రీకరిస్తే జాతి క్షమించదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ ముగింపుసభ బుధవారం ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్లో జరిగింది. అంతకు ముందు సి.పి.ఐ శ్రేణులు కదంతొక్కాయి. పాత బస్టాండ్ సెంటర్ నుంచి జెడ్పీ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. జనసేవాదళ్ కార్యకర్తలు నిర్వహించిన కవాత్ పట్టణ, నగర ప్రజలను ఆకట్టుకుంది. వైరా రోడ్ అరుణా వర్ణం పులుముకుంది. జెడ్పీమీటింగ్హాల్లో జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణా సాయుధపోరాటం నాటి సామాజిక, ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన లేని వారు ఇది మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ ముస్లిం అయినప్పటికీ ఆయన కింద ఉన్న జమిందార్లు, జాగిరుదారుల, పటేల్లు, పట్వారీలు 95 శాతం హిందువులేనని ఆయన తెలిపారు. వీరి చేతుల్లోనే ఎక్కువ భూమి ఉండేదని, గ్రామీణ ప్రాంతాలలో వీరి అరచాకాలు ఎక్కువగా ఉండి ప్రజల మాన ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేదికాదన్నారు. దీనికి తోడు భాషాపరమైన ఇబ్బంది కూడా ఒక కారణమైందని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నిజాం రాజు స్వతంత్ర రాజుగా ప్రకటించుకున్నారని ఆ సమయంలో 1947 సెప్టెంబర్ 11న ఆంధ్ర మహాసభ సి.పి.ఐ ఎ.ఐ.టి.యు.సి పక్షాన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూమొహినుద్దీన్లు సాయుధపోరాటానికి పిలుపు నిచ్చారన్నారు. సామాన్యులు సాయుధలై పోరాడారని కర్ర, వడిసెల, గొడ్డలి ఆయుధాలుగా చేబూని ప్రజలు పోరాడారాని ఆ పోరాట ఫలితంగా నైజాం గద్దెదిగక తప్పదన్నారు. అప్పటి కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా చాటుమాటు వ్యవహారాలతో మిర్ ఉస్మాన్ అలీ ఖాన్తో రహస్య ఒప్పంద కుదుర్చుకుందన్నారు. తెలంగాణ కమ్యూనిస్టులపరం అవుతుందని దేశంలో పలు చోట్ల ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తుందని భావించి యూనియన్ సైన్యాలను తెలంగాణకు పంపించారని హేమంతరావు ఆరోపించారు. యూనియన్ సైన్యాలు ప్రవేశించి నిజాంకు వ్యతిరేకంగా పోరాడలేదని, కమ్యూనిస్టు యోధులను యూనియన్ సైన్యాలు హతమర్చాయని హేమంతరావు తెలిపారు. నిజాం రాజును రాజ్ ప్రముఖ్ గా గుర్తించి రాజభరణం ఇచ్చిన పటేల్ పరమ కిరాతకుడు ఖాసీం రజ్వీన్ సైతం సురక్షితంగా బయటకు పంపించిన ఘటనలను మరిచి చరిత్రను వక్రీకరిస్తున్నారని తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాటం లేకుంటే తెలంగాణ దేశం మధ్యలో మరో కాశ్మీర్లో రగులుతుండేదన్నారు. సాయుధ పోరాటం ద్వారా లబ్ది పొందేందుకు ఒకరు విమోచన అంటే మరొకరు సమైఖ్యతా దినోత్సవమని, మరొకరు ప్రజా పాలన దినోత్సవమని చరిత్రను వక్రీకరించి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. సి.పి.ఐ జిల్లా సహాయకార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా, సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, బి.జి. క్లెమెంట్, మహ్మద్ సలాం. అజ్మీర రామ్మూర్తి తదితరులు. పాల్గొన్నారు.

**రెడ్ షర్ట్ వలంటీర్ల కవాత్ - భారీ ప్రదర్శన**
సాయుధ పోరాటవారోత్సవాల ముగింపును పురస్కరించుకొని ఖమ్మంలో సి.పి.ఐ శ్రేణులు కదం తొక్కాయి. వందలాది మంది జనసేవాదల్ కార్యకర్తలు కవాత్ నిర్వహించారు. ఎర్రజెండా చేబూని నినాదాలు చేస్తూ సాగిన ఈ కవాత్ నగర ప్రజలను ఆకర్షించింది. పాత బస్టాండ్ సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన అంబేడ్కర్ సెంటర్ మీదుగా జెడ్పీ మీటింగ్ హాల్ వరకు సాగింది.

### తెల్ల కార్డు రేషన్ దారుడుకి సన్న బియ్యం ఇస్తున్న

# ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**మధిర, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
మధిర మున్సిపాలిటీ 18 డివిజన్లో లడక బజారు నందు డివిజన్ అధ్యక్షుడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మొండి తోక సుధాకర్ మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలతో ఉన్న గోడ గడియారాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మిరియాల వెంకట రమణ గుప్తా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రల నుండి ప్రజా సమస్యల దాకా ప్రతి ఉద్యమంలో వారి పోరాట పటిమను కనబరిచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు అని అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదే విధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మధిర మున్సిపాలిటీకి 130 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శాంక్షన్ చేశారు అన్నారు, మధిర పట్టణంలో నూతన బస్టాండ్ మధిర కోర్టు, జూనియర్ కాలేజ్ నూతన భవన నిర్మాణం కోసం నిధులను విడుదల చేసి నిర్మాణం పనులను చేస్తున్నారు, ట్యాంక్ బండ్ వద్ద పార్కులు, ట్యాంక్ బండ్ విస్తరణ పనులు చేపట్టి పర్యాటక కేంద్రంగా మారుస్తున్నారు అన్నారు, మధిరలో వర్షం వచ్చినప్పుడు వరద ముంపునకు గురికాకుండా వరద కాలవల నిర్మాణం కోసం ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు రెండు సంవత్సరాలలో మధిర పూర్తిస్థాయిగా ఒక సుందరమైన పట్టణముగా మారిపోతుంది అన్నారు.మల్లు భట్టి విక్రమార్క మార్గదర్శకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. డివిజన్ కమిటీ సభ్యులు లిగుండె మెడ బాలాజీ,మిరియాల కాశీ విశ్వేశ్వరరావు, బాహటం వనజ, వనపర్తి కళావతి, బొడ్డు నాగేశ్వరరావు, బాహటం శ్రీనివాసరాజు డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాల ఏర్పాటు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలను సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలు పెట్టకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వ ఆస్తిపై ప్రతి ఒక్కరికి హక్కు ఉంటుందని,ప్రజల డబ్బులతో నిర్మించిన క్యాంపు కార్యాలయాన్ని బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుగా మార్చారని ఆరోపించారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా ముఖ్యమంత్రి సందేశం లేకుండా చెక్ మాత్రమే పంపిణీ చేస్తున్నారని అన్నారు.తాము ఏర్పాటు చేసిన చిత్రపటాలను తొలగించినట్లయితే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు.మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంను చేపట్టినట్లు తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన మున్నూరు కాపు సంఘ నాయకులు



**మణుగూరు, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
మణుగూరు మండలం, పగిడేరు గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘ నాయకులు వేలేటి శ్రీనివాస్ సతీమణి వేలేటి అరుణ కు మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ నాయకులు బుధవారం పది వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మున్నూరు కాపు సంఘ నాయకులు వారి ఇంటికి వెళ్లి అరుణ పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకుని వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి వారి వైద్య ఖర్చులు నిమిత్తం రూ.10,000 ల నగదును అందజేయడం జరిగింది. కాపులు ఐక్యమత్యంతో ముందుకు సాగి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్న అనారోగ్యానికి గురైన ఆర్థిక సమస్యలు ఎదురైన సంఘం ముందుండి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ నాయకులు లక్ష్మీశెట్టి ప్రసాద్, సుధా వెంకటేశ్వర్లు, మామిడిపల్లి ప్రసాద్, కోయ హనుమంతరావు, సచ్చు మార్కొండయ్య, బత్తిని రామచందర్, నాగేశ్వరరావు, మిరియాల భాస్కర్, ఊట్కూరి యశ్వంత్, కాళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

## బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**మధిర, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**
దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదిన%శీ% ను పురస్కరించుకుని బిజెపి మధిర నియోజకవర్గం కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నగరంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్దార్ జమలాపురం కేశవరావు విగ్రహానికి పూలమాలలు వేసిన బిజెపి నాయకులు అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు గల్లా సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.



ప్రజా పాలన దినోత్సవం సందర్బంగా బోనకల్ మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారికంగా ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.



నేరేడుచర్ల ఘనంగాలో ప్రజాపాలన దినోత్సవం..



సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ హసీం, తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ అమీన్ సింగ్, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో మండల వ్యవసాయ అధికారి దివ్య, పోలీసు స్టేషన్ లో ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్, గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్యదర్శులు, రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



ఒక్కరి వల్ల వచ్చింది కాదు ఎంతో మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పారదర్శకంగా ప్రజా పాలన కొనసాగుతుందని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు.

మణుగూరు, (జనం సాక్షి)



కల్లూరు మండలం లోని ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కల్లూరు సబ్ కలెక్టర్ %d% సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.





తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం రోజున గిరిపుత్రుల కోసం పాఠశాల ప్రారంభం

చంద్రుగొండ జనంసాక్షి



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక టీజీవో భవనం నందు ప్రజా పాలన దినోత్సవం సెప్టెంబర్ 17 సందర్భంగా జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.



తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో వీడివోస్ కాలనీ లోని టీఎన్జీవో భవన్ నందు ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనం గా జరిగాయి.జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.



మైలారం పాఠశాలలో ప్రజాపాలన దినోత్సవం

ఆళ్లపల్లి మండలం జనంసాక్షి



హైదరాబాద్ సంస్థానం నిజామునవాబు పాలన నుంచి విమోచన పొందిన సందర్భంగా ప్రజాపాలన దినం పురస్కరించుకొని చంద్రుగొండ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.



ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ఎం - స్ఎన్ఎస్ పి- 2025 ప్రారంభం

**పాములపాడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. సంజయ్**



**మాడ్గులపల్లి సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ (ఎస్ఎన్ఎస్పి) 2025 నూతన జాతీయ కార్యక్రమాన్ని బుధవారం భారతప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా,మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ లో లాంఛనంగా ప్రారంభించగా దేశ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 గాంధీ జయంతి వరకు16 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని మాడ్గులపల్లి మండలం పాములపాడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంజయ్ తెలిపారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ ఈ కార్య క్రమంలో భాగంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో మహిళలకు –పిల్లలకు సమగ్ర ఆరోగ్య సేవలు, పోషకాహారం, పై అవగాహన కల్పించడం ద్వారా కుటుంబాల సాధికారత సమాజం సాధికారత సాధించటం సాధ్యమవుతుందన్నారు. దీంతో జాతీయ పురోగతి దేశవ్యాప్తంగా ఆరోగ్య ఫలితాలు మెరుగుపరచడం సాధ్యమవుతుందని భావించి శక్తివంతమైన ఈఅభియాన్, కార్యక్రమాన్ని వ్యూహాత్మకంగా రూపొందించబడిందన్నారు. మహిళ శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే 'పోషణ్ మాః ' కార్యక్రమంతో సమన్వయించబడుతున్నారు. దేశవ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఏరియా ఆసుపత్రుల తోపాటు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య శిభీరాలు నిర్వహించి,మహిళలకు – పిల్లలకు – కౌమర బాలబాలికలకు సమగ్ర ప్రత్యేక ఆరోగ్య సేవలు అందిస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 3500 స్పెషలిస్ట్ క్యాంపులు నిర్వహించుటకు ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుందని ఈనెల 17న దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లాలో ఒక మెగా క్యాంప్ చొప్పున తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 33 మెగా క్యాంపులు నిర్వహించుటకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. వైద్య శాఖ, అన్ని ప్రభుత్వ శాఖల సమగ్ర నాయకత్వంలో, ప్రజల మద్దతుతో ఈ అభియాన్ ఒక నిజమైన ప్రజా ఉద్యమంగా విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పదివేల ఆర్థిక సహాయం అందజేత



**మునగాల, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మునగాల మండలం ఎస్ ఎం పేట గ్రామంలో కరెంటు ప్రమాదంలో మరణించిన దాసోజు సాయి ప్రియ కుటుంబాన్ని కోదాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నంత రెడ్డి శశిధర్ రెడ్డి బుధవారం పరామర్శించి వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునగాల సింగిల్ విండో చైర్మన్. కందిబండ సత్యనారాయణ,మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్, కోట ఆలీ, మాతంగి వెంకన్న, కోట వెంకన్న, రావి రవి ,తదితరులు పాల్గొన్నారు.



## దాతలసహకారంతో కాలనీ సమస్య పరిష్కారం

**మునగాల, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** మునగాల మండలం, బరాఖత్ గూడెం శ్రీనివాస నగర్ లో జాతీయ రహదారి 65 విస్తరణ లో భాగంగా డ్రైనేజీని అసంపూర్ణంగా వదిలేశారు, అప్పటినుండి కాలనీ వాసులు సరైన డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత 17 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఇందిరమ్మ కాలనీకి వెళ్ళటానికి కూడా ఇదే ప్రధాన రహదారి కావడంతో రద్దీ పెరిగి ఉన్న దారి కూడా ప్రమాదకరం గా మారింది. అధికార యంత్రాంగానికి, పాలకులకు విన్నవించిన పట్టించుకునే పరిస్థితి లేదు. దీనిపై స్పందించిన సామాజిక కార్యకర్త,రాయిరాల సుమన్, మరియు రెవెల్లి వెంకటేశ్వర్లు, దాతల సహకారంతో రహదారి పనులు బాగు చేయించి కాలనీ సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో ముకర చిన్న వీరయ్య, మాదాసు రామ్ తేజ, గడ్డం వీరబాబు, బొల్లి నరేందర్,పొలంపల్లి వెంకన్న, చేపూరి కార్తీక్, జెక్కి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటపు వారసులు కమ్యూనిస్టులేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా అన్నారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయపల్లి గ్రామంలో పోరాట యోధుల స్మారక స్థూపాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదిలక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడిందని, మూడు వేల గ్రామాలు విముక్తి పొందాయని తెలిపారు. సాయుధ పోరాటంలో అన్ని కులాలు, మతాల ప్రజలు ఐక్యంగా భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులు చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు గూడూరు అంజిరెడ్డి, మాటూరి బాలరాజు, గడ్డం వెంకటేష్, కోట రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





టేకులపల్లి లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు





దమ్మపేటలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు.



జిల్లా కేంద్రంలోని స్వర్ణకారుల వీధిలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంను పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట ప్రతినిధి జనంసాక్షి



## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు భరత్ కుమార్ ఆధ్వర్యంలో అఖండ భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. అనంతరం సోలిడార్ ట్రస్ట్ పాఠశాలలో చిన్నారులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నక్క వెంకటేష్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోడీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సబ్కా సాథ్ సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు తీసుకొచ్చారన్నారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారన్నారు. ప్రధాని మోడీ దృష్టి దృఢ సంకల్పం వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జంగిటి మల్లేష్ యాదవ్, యువ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నెల్లికంటి గోపి, గంట శ్రీను, వస్య నాయక్, సయ్యద్, చందు, యాదయ్య, సురేష్, తరుణ్, గణేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురి మృతుల కుటుంబాల సభ్యులను పరామర్శించిన కూసుకుంట్ల

**మునుగోడు సెప్టెంబర్ 17(జనంసాక్షి):** పలువురి మృతుల కుటుంబాల సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. మునుగోడు మండల పరిధి కొంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి శ్రీశైలం కొద్ది రోజుల క్రితం మరణించిన వార్త తెలుసుకొని బుధవారం రోజున ఆయన కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదనంతరం చీకటి మామిడి గ్రామానికి చెందిన పగిళ్ల లక్ష్మమ్మ ఇటీవల కాలంలోనే చనిపోయారని ఆమె స్వగృహానికి చేరుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం, మదనబోయిన పరమేష్, బోయపర్తి సురేందర్, దోకూరి వేణుగోపాల్ రెడ్డి, లింగయ్య,సైదులు,దోటి కరుణాకర్,వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం

**టేకులపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని, అదేవిధంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మండల కేంద్రంలోని గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో బిజెపి జిల్లా నాయకులు బోడ పుణ్య నాయక్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. టేకులపల్లి లోని బోడు రోడ్ సెంటర్ లో జాతీయ జండా ఆవిష్కరణ అనంతరం, సులానగర్ లోని హెల్త్ సెంటర్ నందు పేషెంట్స్ లకు పండ్లు, బ్రెడ్ పాకెట్స్ పంపిణి చేయటం జరిగింది. తదనంతరం మండల కేంద్రంలోని ప్రముఖ పాఠశాల గ్రావిటి ప్రీమియర్ స్కూల్ నందు గవర్నమెంటల్ హైస్కూల్ లలో మొక్కలు నాటడం తో పాటు కాలని తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేసుకొని సంబురాలు జరుపుకొని, పిల్లలందరికీ నోటుబుక్స్, పెన్స్ , చాకొలేట్స్ పంపిణీ చేశారు. ఇల్లందు పటేల్ చౌక్ నందు సర్దార్ వల్లాబాయి పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మోడీ జన్మదిన వేడుకలు స్థానిక కళాసిబస్తీ పాఠశాలలో నిర్వహించి ఇదే రోజు పుట్టినరోజు అయిన విద్యార్థి తో కేక్ కట్ చేయించి,విధార్దులందరికీ పలక,బలపాలు, పెన్సిల్, నోట్ బుక్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి,మండల అధ్యక్షులు బట్టు రమేష్, సేవా పక్షం జిల్లా మహిళ అధ్యక్షురాలు బానోత్ గంగా నాయక్, సీనియర్ నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు,జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్, మహిళామోర్చ జిల్లా నాయకురాలు పెద్దబోయిన సునీత,పట్టణ నాయకులు శివకుమార్ ఖండేల్ వాల్, రేవల్ల నాగరాజు, యువమోర్చ నాయకులు నరసింహారెడ్డి, టేకులపల్లి మండల నాయకులు



గుగులోత్ నాగేందర్, రవి రాథోడ్, భూక్యా గణేష్, కృష్ణ, ఇస్లావత్ రాములు ఇతర నేతలు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రధాని మోడీ పుట్టినరోజు వేడుకలు

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ప్రధాన కూడలిలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి ఒకరికొకరు మిఠాయిలు పంచుకొని, పెద్దఎత్తున పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసే విధంగా చేసిన నరేంద్ర మోడీ లాంటి నాయకులు మన దేశానికి ప్రధానమంత్రిగా ఉండడం మనకు గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మెకానిక్స్ ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

మెకానిక్స్ ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకుంటూ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని సూర్యాపేట పట్టణ టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని విఘ్నేశ్వర ఫంక్షన్ హాల్ లో సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ల సలహాలు తీసుకొని మెకానిక్స్ సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.మెకానిక్ లకు ఎలాంటి సమస్యలు వచ్చినా అసోసియేషన్ తరుపున ఆదుకుంటామన్నారు.చనిపోయిన మెకానిక్ కుటుంబాలకు రూ.10 లక్షలు అందించేలా ఇన్సూరెన్స్ పాలసీని ఏర్పాటు చేయడంతో పాటు అందరికి అండగా ఉంటామన్నారు.అంతకు ముందు సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండి శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, యమహ చారి,ప్రధాన కార్యదర్శిగా పర్వతం మహేష్ నాయుడు, కోశాధికారిగా ప్రగాడ సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా విజేత రాజు, జాయింట్ సెక్రటరీలుగా పి.మధు, సోమేష్, జాయింట్ కోశాధికారిగా ఎస్ఎల్ఎన్.గిరి, రాంబాబు, గౌరవ అధ్యక్షులుగా బత్తిని వెంకటేష్ గౌడ్,ఎండి.యూసఫ్, టీవీఎస్ నరసింహా, శ్యామ్, లింగారెడ్డి,గౌరవ సలహాదారులుగా మస్తాన్, మూర్తి, నరేందర్,నగేష్, అంజన్న,కార్యవర్గ సభ్యులుగా సందీప్, యాకూబ్, సలీమ్, రవిందర్, వెంకటేష్, భవిత రాజు, ప్రమోద్, రాజు, బొడ్డు మధు, వేణు, వరుణ్, భాస్కర్, శంకర్, శ్రీను, సైదులు, సతీష్ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో హీరో, టీవీఎస్ కంపెనీల డీలర్లు రాచర్ల కమలాకర్, నాగేశ్వరరావు, బైక్ మెకానిక్స్ పాల్గొన్నారు.



బిజెపి మండల అధ్యక్షులు తేజవత్ శంభు నాయక్ ఆధ్వర్యంలో బోడ్ రోడ్డు సెంటర్లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జండా ను బుధవారం ఆవిష్కరించారు.

టేకులపల్లి, (జనంసాక్షి)

## నేడు నూతన ఉమ్మడి పి.ఏ.పల్లి లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరుకానున్న దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్

**పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

పి.ఏ.పల్లి మండలం కోనమేకలవారి గూడెం స్టేజి వద్ద ఉన్న వైష్ణవి ఫంక్షన్ హాల్ యందు నూతన ఉమ్మడి పి.ఏ.పల్లి లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు లయన్స్ ప్రెసిడెంట్ గా నూతనంగా ఎన్నికైన ముచ్చర్ల ఏడుకొండల యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్,లయన్స్ నల్గొండ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ద్వారా ఉత్తమ విద్యార్థులు,ఉత్తమ ఉపాధ్యాయులు,ఉత్తమ రైతులకు మరియు పారిశుధ్య కార్మికులకు క్లబ్ ద్వారా అవార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## ముగిసిన పోషణ భి - పడాయి బి శిక్షణ కార్యక్రమం



**మర్రిగూడ, సెప్టెంబర్ 17( జనంసాక్షి )**

ముగిసిన పోషణ భి - పడాయి బి శిక్షణ కార్యక్రమం, మర్రిగూడ మండల కేంద్రంలో ఐసిడిఎస్ చింతపల్లి ప్రాజెక్టు పరిధిలోని మర్రిగూడ మరియు నాంపల్లి మండలాల అంగన్వాడీ టీచర్లకు ఎంపీడీవో కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి సక్కు బాయి ఆధ్వర్యంలో పోషణ బి పడాయిబి కార్యక్రమంపై 3 రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసినది. అనంతరం శిక్షణ పొందిన అంగన్వాడి టీచర్లకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో మెదడు అభివృద్ధి,పూర్వ ప్రాథమిక విద్య, పోషణ లోపం, దత్తత, దివాంగుల పిల్లలు ప్రత్యేక అవసరాల అంశాలపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎంపీడీవో మునయ్య, మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, సిడిపిఓ సక్కుబాయి, సూపర్వైజర్లు యశోద,పార్వతి, వసంత, శ్రీలత మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ పై ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ - 2025 పై బిఎల్ఓ లకు అవగాహన సదస్సు

**మర్రిగూడ, సెప్టెంబర్ 17( జనంసాక్షి)**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం త్వరలో చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ -2025 కార్యక్రమంపై బుధవారం మర్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో చండూర్ ఆర్డీవో శ్రీదేవి బిఎల్ఓ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, 2025లో ప్రచురించిన ఓటర్ లిస్టులో ఎలాంటి తప్పులు లేకుండా ఇంటింటికి వెళ్లి సర్వే చేసి ఓటర్ లిస్టు ను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఎంపీడీవో మునయ్య, డిప్యూటీ తాసిల్దార్ నిర్మల దేవి, అంగన్వాడి సూపర్వైజర్లు బిఎల్వోలు పాల్గొన్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినోత్సవం, రక్తదాన శిబిరం నిర్వహించిన బిజెపి శ్రేణులు

### సంకినేని వరుణ్ రావు. రాష్ట్ర బీజేవైఎం నాయకులు

**తుంగతుర్తి సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** అప్పటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోటే తెలంగాణ కు విముక్తి లభించిందని బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు అన్నారు బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు నిజాం కబంధ హస్తాల నుండి అప్పటి హెూం మంత్రి కృషితో హైదరాబాద్ సంస్థానం విముక్తి లభించింది అన్నారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమా లలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మల్లె పాక సాయిబాబు, మండల అధ్యక్షులు నారాయణదాస్ నాగరాజు,నాగారం మండల అధ్యక్షులు కర్ణాకర్, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ దినేష్ రావు,కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్,పూసపల్లి శ్రీనివాస్,ఎల్లబోయిన బిక్షం, సంక్రు,బండి నవీన్, శ్యామ్,



సాయికృష్ణ,రామచంద్రు, యాదగిరి, మల్లయ్య, నగేష్, సత్య నారాయణ, లింగస్వామి, నరేష్,,శ్రీహరి,దిలీప్, భరత్, నియోజకవర్గ, మండలం నాయకు లు, పట్టణ అధ్యక్షులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట ఫలితమే భారత్ లో తెలంగాణ విలీనం

## తాటికొండ సీతయ్య.. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



**తుంగతుర్తి, సెప్టెంబర్ 17,(జనం సాక్షి):** నిజాం కు వ్యతిరేకంగా భీమిరెడ్డి నర్సింహా రెడ్డి లాంటి ఎందరో వీరులు ప్రజా పోరాటం నిర్వహించడంతో సెప్టెంబర్ 17 న హైదరాబాద్ సంస్థానం స్వాతంత్ర భారత్ లో విలీనం అయ్యిందని తుంగతుర్తి మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. 1947ఆగస్టు 15న బ్రిటిష్ పాలకుల నుండి భారత ప్రజలకు విముక్తి లభించినప్పటికి నిజాం అధీనం లో ఉండబడిన తెలంగాణ హైదరాబాద్ సంస్థనానికి స్వాతంత్ర్యం రాలేదన్నారు. భీమి రెడ్డి, రావి నారాయణ రెడ్డి, మొగ్దుం మొయినుద్దీన్, మల్లు స్వరాజ్యం లాంటి ఎందరో వీరులు అందించిన పోరాట ఫలితాల పునాదుల మీదనే కెసిఆర్ తెలంగాణ సాధించి పది సంహోత్సరాలు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందించడం జరిగిందన్నారు.



# సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే

## సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ)

**టేకులపల్లి, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** సెప్టెంబర్ 17 విలీన విమోచన దినం కాదని, ముమ్మాటికి విద్రోహ దినమేనని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ అధ్యక్షతన బుధవారం బద్దు తండాలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో నాలుగు వేల మంది అమరత్వం పొందారని,10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి పెట్టారని, మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యం ఏర్పడినదని, నైజాం నవాబు కాసిం రజ్వీ సైన్యం కి వ్యతిరేకంగా పేద ప్రజలు తిరుగుబాటు చేసి తెలంగాణ సాయుధ పోరాట విముక్తి అవుతున్న సమయాన భారత నెహ్రు సైన్యంతో కాసిం రజ్వీ సైన్యం ఒప్పందం చేసుకొనీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని అనిసి వేసిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా తెలంగాణ విముక్తి అవుతున్న సమయాన గంగ వేరులెత్తిన నవాబు సైన్యం నెహ్రూ సైన్యం ఏకమై కమ్యూనిస్టులను, కమ్యూనిస్టు సానుభూతిపరులను వూసకోత కోసి అనీసివేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య నర్సింగ్, అమర్ సింగ్,జబ్బర్ లాల్, చంద్ర చారి, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్..!

✧ విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం వడ్డించాలి

✧ విద్యార్థులకు మెను కచ్చితంగా అమలు పరచాలి





**పి.ఏ.పల్లి సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను పి.ఏ.పల్లి మండల తహసిల్దార్ జయశ్రీ బుధవారం ఆకస్మికంగా చేశారు. తనిఖీలో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరంం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం వడ్డించాలని,మెను కచ్చితంగా అమలు చేయాలని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ను ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,సీజనల్ గా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న సన్న బియ్యం మరియు పోషకాహారలను విద్యార్థులకు అందే విధంగా చూడాలని పాఠశాల స్పెషల్ అధికారిని ఆదేశించారు.ఆమె వెంట రెవిన్యూ అధికారులు,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు ఉన్నారు.



# తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో స్పెషలిస్ట్ డాక్టర్లు

**తుంగతుర్తి సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** నేటి నుండి అక్టోబర్ రెండు వరకు తుంగతుర్తి ప్రభుత్వాసుపత్రిలో వివిధ రకాల రోగాలకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు అందు బాటులో ఉండడం హర్షించదగ్గ విషయమని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దేశవ్యాప్త వైద్య ఆరోగ్య క్యాంపు ల నిర్వహణలో భాగంగా ఆసుపత్రి సూపర్డెంట్ నిర్మల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన 8వ జాతీయ పోషణ మాస ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు తుంగతుర్తి ఏరియా హాస్పిటల్ నందు ప్రతిరోజు ఇక్కడికి వచ్చే వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పేషెంట్స్ కు ఆయా వ్యాధుల స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండి వారికి వైద్య సదుపాయం అందిస్తారని తెలియజేశారు. ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పరీక్షలు. క్యాన్సర్ పరీక్షలు. నేత్ర పరీక్షలు. రక్తపోటు పరీక్షలు. రక్తహీనత పరీక్షలు. సికిల్ సెల్ ఎనీమియా తో పాటు అన్ని రకాల రోగాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి రోగులకు తగు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు ఇట్టి అవకాశాన్ని తుంగతుర్తి ఏరియా హాస్పిటల్ పరిధి నందు ఉన్న వివిధ మండలాల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్,డాక్టర్ మణిదీప్ డాక్టర్ వీణ,నర్సింగ్ సూపరిండెంట్ అరుణ,హెడ్ నర్స్ సువర్ణ,నర్సింగ్ ఆఫీసర్స్,పారా మెడికల్, స్టాఫ్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# వికసత్ భారత్ దిశగా అందరూ కృషి చేయాలి

✧ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారం పవిత్ర

✧ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు

**మేళ్లచెరువు, (జనంసాక్షి):** భారతదేశ ప్రధాని ధ్యేయం వికసత్ భారత్ దిశగా అందరూ కృషి చేయాలని మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు అన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ నందు తెలంగాణ రాష్ట్రం నుండి 2025 వ సంవత్సరమునకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైనటువంటి మారం పవిత్రకి అభినందన సభ ఏర్పాటు చేశారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమము నిర్వహించారు. బుధవారం ఈ సందర్భంగా యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన మారం పవిత్రని ఆదర్శం గా తీసుకొని ఉపాధ్యాయులు పని చేస్తూ భావి భారత విద్యార్థిని, విద్యార్థులకు నిర్మాణాత్మకమైన, ఉత్తమ విలువలు కలిగిన విద్యను అందించాలన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలు ఎన్నికైన మారం పవిత్ర పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు జీవ శాస్త్ర పాఠ్యాంశములు, తరగతి గదిలో వినూత్నంగా అవలంబిస్తున్న బోధనాభ్యాస ప్రక్రియలను ఆమె విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మారం మన్మధ రెడ్డి, జి.యం శ్రీ రామ్, లిటిల్ స్కాలర్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# గర్దాస్ విక్రమ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**రామన్నపేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మండలంలోని ఇంద్రపాలనగరం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గర్దాస్ విక్రమ్ జన్మదిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలోని నిరుపేదలకు బట్టలు పంపిణీ చేశారు. ముందుగా స్కూల్ విద్యార్థులకు టై బెల్ట్ , షూస్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, ఎస్ కె చాంద్, మందడి సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి నాయకులు బత్తుల వెంకన్న, కోళ్ల కిషన్, ఎడ్ల నరేందర్ రెడ్డి, రవ్వ నరసింహ, రాస వెంకటేశ్వర్లు, ఆవుల నరేందర్, జెట్టి శివప్రసాద్, ఆవుల శ్రీధర్, బండ శ్రీనివాస్ రెడ్డి, రాస వెంకటేశ్వర్లు, ముక్కామల నరేందర్, గంగుల రాఘవరెడ్డి, గర్దాస్ కరుణాకర్, సింగనబోయిన దశరథ, సత్యనారాయణ, మోసబ్, అంజాద్, శ్రీకాంత్, శ్రీను, సాయి, సైదులు, సురేష్, మహేష్, శేఖర్ బాబు, నరేష్, సాయి, నాగరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# రక్త దానం చేయండి ప్రాణదాతలుగా మారండి

### బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్

**భువనగిరి,సెప్టెంబర్ 17(జనంసాక్షి)**

భారతీయ జనతా యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవా పక్షంలో భాగంగా స్థానిక బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ ప్రారంభించారు ఈ రక్తదాన శిబిరంలో 72 మంది రక్తదాతలు రక్తనాళం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నరేంద్ర మోడీ దేశాన్ని ఎంతగానో అభివృద్ధి చేశాడో ప్రపంచంలోనే భారతదేశానికి ఘనమైన కీర్తి ఇచ్చిన మహోన్నత వ్యక్తి నరేంద్ర మోడీ జీ ఆయన చేసిన అభివృద్ధి పనులను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, సేవ పక్షం జిల్లా కన్వీనర్ పడమటి జగన్మోహన్ రెడ్డి, మాధురి చంద్ర, సేవ పక్షం పట్టణ కన్వీనర్లు కొల్లూరు సతీష్, కొలిచేలిమా మల్లికార్జున్, ఇండ్ల సత్యవతి, కానుగుంట్ల రమేష్, బిజెపి సీనియర్ నాయకులు పాశం భాస్కర్, నర్ల నర్సింగ్ రావు, పోతంశెట్టి రవీందర్, కొప్పుల యాదిరెడ్డి, కాదురి అచ్చయ్య, చందా మహేందర్, వంగవీటి విజయభాస్కర్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్, జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, గూడూరు నరోత్తం రెడ్డి, తడిసిన మల్లారెడ్డి, వైజయంతి, మేడి కోటేష్, మంగు నరసింహారావు, ఆకుతోట రామకృష్ణ, దయ్యాల కుమారస్వామి, ఉదరి లక్ష్మి, గౌలికర్ కిషన్ జి, మల్లిక, సుధాకర్, శ్రీశైలం, సంతోష్, పృథ్వీరాజ్, ప్రవీణ్ రెడ్డి, జితేందర్ రెడ్డి, మేకల పాండు, శ్రీధర్ , మరికొండ సుదర్శన్,తోపాటు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు బాలాజీ, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ తోపాటు రక్తదాతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పునర్జన్మ ఇచ్చిన వైద్యులు

**5కేజీల పై బ్రాయిడ్ గడ్డ ను తొలగించిన ఇందిరా హాస్పిటల్ వైద్యులు నిర్మలకి పునర్జన్మ ఇచ్చిన వైద్యులకు ధన్యవాదములు తెలిపిన నిర్మలకుటుంబ సభ్యులు**

**భువనగిరి , సెప్టెంబర్ 17(జనంసాక్షి)**



మోత్కూర్ మండల పరిధిలోని పాలడుగు గ్రామానికి చెందిన పిట్టల నిర్మల వయస్సు (32 ) తరచు కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేది ఆమె వైద్య పరీక్షల కోసం భువనగిరి పట్టణ కేంద్రంలోని ఇందిరా మెటర్నిటీ హాస్పిటల్ లో చూపించుకోగా అక్కడ ఉన్న వైద్యురాలు డాక్టర్ అరె ఇందిర పేషెంట్ ను చూసి వైద్య పరీక్షలు చేసి కడుపులో 5 కిలోల గర్భసంచి గడ్డ ఉందని నిర్ధారించారు. వెంటనే పేషంట్ నిర్మల కుటుంబ సభ్యుల అనుమతితో కడుపులో ఉన్న గర్భాశయ గడ్డను ఆపరేషన్ చేసి తొలిగించారు . సర్జరీ విభాగం వైద్యులు డాక్టర్ అరె ఇందిర, డాక్టర్ సంతోష్ ,డాక్టర్ ప్రవీణ్ ,మరియు హాస్పిటల్ బృందం పాల్గొని ఆపరేషన్ ని విజయవంతం చేశారు . మా నిర్మలకి ఆపరేషన్ చేసి పునర్జన్మ ఇచ్చిన వైద్యులకు నిర్మల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు .

## సెక్రెటరీ గాయత్రి పై విచారణ చేసిన ఎంపీఓ రమేష్



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమ మార్గంలో ఇంటి రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలు రావడంతో బుధవారం మిర్యాలగూడ మండల ఎంపీవో మాతంగి రమేష్ అవంతిపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి గాయత్రి పై విచారణ చేపట్టారు. అవంతిపురం గ్రామంలో వివాదానికి కారణమైన స్థలాన్ని ఆయన పంచాయతీ కార్యదర్శి గాయత్రి తో కలిసి పరిశీలించారు. అక్కడ ఉన్న ప్లాట్ స్థలాన్ని, రికార్డులను పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అవంతిపురం గ్రామానికి చెందిన యానక నాగమణి తన తాత ద్వారా 144 గజాల ఇంటి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నానని ఆట్టి స్థలాన్ని ఊట్కూరి అరుణ పంచాయతీ కార్యదర్శి గాయత్రి తో కలిసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నదని తమకు ఫిర్యాదు చేసిందన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి గాయత్రి అక్రమాలకు పాల్పడి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిందని ఆమె చేసిన ఫిర్యాదులో భాగంగా నేడు విచారణకు రావడం జరిగిందన్నారు. ఇరువురి ఆరోపణలతో పాటు గ్రామ కార్యదర్శి పై వచ్చిన అభియోగాల నివేదికను తగు విచారణ చేసి ఉన్నతాధికారులకు పంపిస్తానని తెలిపారు.



## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లపై దరఖాస్తుల స్వీకరణ

**కనగల్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు కనగల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సృజనా కుమారి తెలిపారు. బుధవారం ఓపెన్ స్కూల్ ప్రవేశాల గోడ పత్రికను ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కే సుమలత చేతుల మీదుగా ఆవిష్కరించారు. చదువును మధ్యలో మానేసిన అభ్యర్థులుపదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత పొందాలని ఉత్సాహం ఉన్న అభ్యర్థులు తమ యొక్క స్టడీ కండక్టు, బదిలీ సర్టిఫికెట్, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఒక పాస్ ఫోటోను దరఖాస్తు వెంట జతపరిచి కనగల్లు హైస్కూల్లోని ఓపెన్ స్కూల్ సమన్వయకర్త, ఉపాధ్యాయుడు జానయ్య సెల్ నెంబర్ (9440991193) ను సంప్రదించి మరిన్ని వివరాలను పొందాలని కోఆర్డినేటర్ సృజనా కుమారి తెలిపారు.



## మండల వ్యాప్తంగా ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

**రామన్నపేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**

మండల వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సి లాల్ బహుదూర్ శాస్త్రి ఎంపీడీవో రాములు డిటి శైలజ సీనియర్ అసిస్టెంట్ గాలయ్య ఎంపిఓ రవూఫ్అలీ ఏపీవో వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన నిరుపేదల సొంతింటి కల

## పాములపాడులో 45 మందికి ఇందిరమ్మ ఇంటి మంజూరు పట్టాలు పంపిణీ

**కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సబ్బు హరికృష్ణరెడ్డి**

**మాడ్గులపల్లి, సెప్టెంబర్ 17(జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదల సొంతింటి ఇంటికల నెరవేరిందని పాములపహాడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సబ్బు హరికృష్ణరెడ్డి అన్నారు. ఆన్ లైన్ పూర్తయిన మొదటి విడత 45 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పట్టాలను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సబ్బు హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల కెసిఆర్ పాలనలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా నిరుపేదలను మోసంచేసి ప్రజాప్రభుత్వం పై బురదచల్లడం మానుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల సొంతింటికల నెరవేరుతుందన్నారు. మాడ్గులపల్లి మండలం పాములపహాడ్ గ్రామానికి అత్యధిక ఇండ్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్న స్థానిక ఎంపీడీఓ సంగీత, హౌసింగ్ ఏఈ జ్యోతిరెడ్డి ,గ్రామ పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గిరియాదవ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ , కార్యదర్శి సైదులు ,మండల యూత్ కోఆర్డినేటర్ సైదులు , కోశాధికారి అంబెడ్కర్ ,యూత్ అధ్యక్షులు సతీష్ , ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ,మాజీ సర్పంచులు ,ఎంపీటీసీ లు , సీనియర్ నాయకులు , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రజా పాలన మొదలైంది

- నిజాం నుండి తెలంగాణ భారత్‌లో కలిసిన చిరస్మరణీయమైన రోజు
- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన అంతమై ప్రజాపాలన ప్రారంభమైందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు తెలిపారు. సెప్టెంబర్ 17 తేదీన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బుధవారం మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తో పాటు కాంగ్రెస్ భవన్లో వారు జాతీయ జెండాను ఎగరవేసి అనంతరం జాతీయ నాయకులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత నిరంకుశ పూరిత అధికారంతో పదేండ్లు ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బానిస సంకెళ్ళను తెగనేంపి ప్రజా పాలనను ప్రజల వద్దకు తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. నాటి నిజాం ప్రభుత్వం నుండి మన తెలంగాణ విముక్తి చెంది ఏ విధంగానైతే భారతదేశంలో విలీనమైందో, అదే విధంగా నిరంకుశ రాజ్యం నుండి విముక్తి పొందామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ప్రజా ఉపయోగకరమైన సంక్షేమ పథకాలతో ప్రజలకు చేరువయ్యి ఇందిరమ్మ రాజ్యాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పలు ప్రభుత్వ కార్యాలయాలలో త్రివర్ణ పతాకావిష్కరణ



**మునుగోడు సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** మునుగోడు మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అధికారులు. సెప్టెంబర్ 17 తారీకును నిజాం పరిపాలన ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ సర్దార్ వల్లభాయ్ పటేల్ మెడలు వంచి సాధించి పెట్టారని ఆయన ఘనతను చాటారు.

## ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో చొరబడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కాంగ్రెస్ నాయకులు చొరబడి భయానక వాతావరణం సృష్టించడం సరికాదని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, సూర్యాపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ అన్నారు.బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి రావడం సరికాదన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో, క్యాంపు కార్యాలయాల్లో ఎవరి ఫోటోలు ఉండాలో ప్రభుత్వ అధికారులు చూసుకుంటారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏదైనా చెప్పాలనుకుంటే జిల్లా కలెక్టర్ కు గాని ఆర్అండ్ బి అధికారులకు గానీ ఫిర్యాదు చేయాలన్నారు.అంతేగానీ గుంపుతో నినాదాలు చేసుకుంటూ భయానక వాతావరణం సృష్టించడం సరికాదని అన్నారు.ఈ విషయమై పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని,అనుమతి లేకుండా క్యాంపు కార్యాలయంలో చొరబడ్డ వారిని గుర్తించి పోలీసులు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు.రైతులు తీవ్రంగా ఎదుర్కొంటున్న యూరియా ఇబ్బందులను పరిష్కరించడంలో చొరవ చూపితే బాగుండేదని హితువు పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జడ్పిటిసి జీడి బిక్షం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల లవకుశ,ముదిరెడ్డి అనిల్ రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం, వేములపల్లిలో రక్తదాన శిబిరం

## సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజల నిజమైన స్వాతంత్రం



**కోదాడ, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** బుధవారం తేజ విద్యాలయ లో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి జాతీయ జెండాను ఎగర వేశారు. అనంతరం మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు సంతోషకరమైన రోజు, తెలంగాణ ప్రాంత ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిన రోజు. భారత దేశానికి 1947 ఆగస్టు 15 న బ్రిటిష్ పాలకుల నుంచి స్వాతంత్ర్యం వచ్చింది. కాని తెలంగాణ ప్రజలకు ఒక సంవత్సరం ఆలస్యంగా 1948 సెప్టెంబర్ 17 న హైదరాబాద్ ఏడవ నిజాం రాజు నుంచి విముక్తి లభించింది. సర్దారు వల్లభాయ్ పటేల్ కృషి వలన తెలంగాణ ప్రాంతం భారత యూనియన్ లో కలిసింది. నిజాము నుండి స్వాతంత్రం పొందుటకు ఎందరో తెలంగాణ యోధులు అమరులయ్యారు. సెప్టెంబర్ 17 న రాచరిక పాలన నుండి ప్రజాపాలన లోకి వచ్చిన రోజు కావడం వలన దీనిని ప్రజా పాలనా దినోత్సవం మార్పు చెందిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ కో ఆర్డినేటర్ సామ్యూల్ జోసెఫ్ , ఇంచార్జ్ లు హేమలత , విజయ్ కుమార్ , విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

## రేవంత్ సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలి

### పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలి : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్



**మునుగోడు సెప్టెంబర్ 17(జనం సాక్షి):** వికలాంగుల పెన్షన్ 4 000 ను 6000 కు,ఆసరా పెన్షన్ 2000 రూపాయలను నాలుగు వేలకు పెంచాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈనెల 23వ తేదీన మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ అన్నారు.మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్,ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ హాజరై మాట్లాడుతూ పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ దారులకు 6000 ఇస్తున్నారని,మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవీకాలం 20 నెలలు దాటినా కూడా పెన్షన్ ధరల ఊసు ఎత్తకపోవడం బాధాకరమని, పెన్షన్దారుల ఆత్మగౌరవాన్ని మోసం చేసే విధంగా దెబ్బతీస్తున్నారని వాపోయారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 50 లక్షల పెన్షన్ దారులు ఉన్నారని వీరందరూ మందకృష్ణ మాదిగ పక్షాన ఉన్నారని,వీరిని చిన్న చూపు చూస్తే ఊరుకోబోమని హెచ్చరిస్తూ ఈనెల 23న జరిగే వికలాంగుల పెన్షన్ దారుల మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఇరుగు శ్రీశైలం,ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీను,ఎమ్మార్పీఎస్ మునుగోడు మండలాధ్యక్షుడు పందుల అంజయ్య,మునుగోడు మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ గోపాల్,పందుల అశోక్,బోయపర్తి యాదయ్య,పందుల లక్ష్మణ్,పందుల వెంకన్న, పలు మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు





**రామన్నపేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ దగ్గర తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బస్టాండ్ ఆవరణంలో మొక్కలు నాటి సుభాష్ సెంటర్లో కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య హాజరై మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న భారత దేశానికి స్వతంత్రం వచ్చినా కానీ మన తెలంగాణలో నిజాం పరిపాలన కొనసాగిస్తూ అరాచకాలను సృష్టిస్తూ అమాయకులైన హిందువులని చంపుతూ ఆడవారి మాన ప్రాణాలు తీస్తూ ఆటవిక పాలన కొనసాగిస్తున్నటువంటి నైజాంని ఆనాడు ఉన్నటువంటి ఉప ప్రధానమంత్రి దేశ హోమ్ మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ మిలటరీని హైదరాబాద్ నలుమూలల నిలబెట్టి రజాకార్ల మెడలు వంచి నైజాం నవాబ్ కాళ్ల బేరానికి వచ్చేటట్టు చేసి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో నైజాం నవాబ్ వచ్చి విలీనం చేస్తాం మమ్ములను వదిలేయండి అని వేడుకునేటట్టు చేశారని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు ఏర్పడిన ప్రభుత్వాలు అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తామని చెప్పేసి కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం గడుపుతున్నాయి తప్పితే అధికారికంగా చేసిన దాఖలాలు లేవన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇకనుండి అధికారికంగా నిర్వహించని యెడల వచ్చేది బిజెపి ప్రభుత్వం అని, బిజెపి ప్రభుత్వంలో అధికారికంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, మదూరి ప్రభాకర్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకృష్ణ, బీజేవైఎం జిల్లా నాయకులు అక్కెనపల్లి సైదులు మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ మండల కార్యదర్శి గన్నెబోయిన మధు, రేపాక లింగస్వామి, బాత్క నరేష్, బందెల సంజీవ బిజెపి సీనియర్ నాయకులు భిక్షమాచారి, సుభాష్, మన్యం పద్మా రెడ్డి, కట్ట యాదయ్య, సురేష్, ధర్మరాజు, రమేష్, గట్కు శీను, జిల్లా లక్ష్మీనారాయణ, రాపోలు స్వామి, మోరే రాజయ్య, గోపగోని అశోక్, ఏనూతుల సురేష్, సింగు శంకర్ రెడ్డి, ఐలాపురం అశోక్, సైదులు, గురజాల మహేందర్ రెడ్డి, గురజాల నవీన్ రెడ్డి, వీరమల్ల వీరేష్, సురివి శేఖర్, వీరమల్ల నరసింహ, డాకోజి నాగరాజు, కూనూరు నవీన్, మేడపైన కృష్ణ, అక్కినపల్లి రాము, సాయి, యెన్నం రాజు, కంచి రమేష్, ఆకిటి వేణు, గొర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 19 చలో ఇందిరాపార్క్

## లంబాడీల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయండి

**కోదాడ, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** సెప్టెంబర్ 19 హైదరాబాద్ ఇందిరా పార్కులో జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభ విజయవంతం కోసం ప్రతి ఒక్కరు తరలి రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్యా రవినాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్యా కొట్యానాయక్ లు అన్నారు. బుధవారం ఆత్మగౌరవ సభకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ లంబాడీల వేష భాషలను,జీవన శైలిని మరియు తెలంగాణ రాష్ట్రంలో అప్పటి లంబాడీల సామాజిక హెూదానును పరిగణలోకి తీసుకుని, ఆర్టికల్ 342 ప్రకారం 1976లో పార్లమెంట్ లో అమలు చేయటం జరిగింది. అప్పటికే 20 సంవత్సరాల రిజర్వేషన్లను బంజారాలు కోల్పోయినారు.ఎస్టీ నుండి లంబాడీలను తొలగించడం కోసం కుట్ర జరుగుతుందని!బ్రిటీష్




మరియు,నిజాం కాలం లోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తింపబడినారని చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బానోతు నందలాల్ నాయక్, బానోతు సైదానాయక్, సేవాలాల్ సేన అజ్మీరా వాసునాయక్, కృష్ణ, నాగు, బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**రామన్నపేట,సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు ఈపూరి సత్యనారాయణ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు ఎడ్ల నరేందర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ సత్యనారాయణ మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని శోకమని, వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం,పిట్ట మహేందర్రెడ్డి, ఈడెం శ్రీనివాస్, గంజి రంగయ్య, అంకం పాండు, ఈపూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం

**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో బుధవారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరా చార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర కార్యదర్శి నకిరికంటి నాగరాజు, కోశాధికారి సోమా అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, సోమా సుమన్, వీరవెల్లి రామ్మూర్తి, సోమా ధనుంజయ్, శీలా శంకర్, చిత్తలూరి శ్రీధర్ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

## మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్

**నేరేడుచర్ల( జనంసాక్షి):** రైతులకు యూరియా అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటిన ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో యూరియా కొరత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో 70 శాతం రైతులు వ్యవసాయం చేస్తున్నారని, ఎన్నడూ లేని విధంగా తీవ్రమైన యూరియా కొరతతో,తెల్లవారు జాము నుండి క్యూ లైన్ లో నిలబడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు.యూరియా అందక రైతులు పంట నష్టపోతే కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఇబ్బందులు లేకుండా ముందుగానే యూరియా నిల్వలు చేశాడని గుర్తు



చేశారు.రైతులకు సకాలంలో యూరియా అందించకపోతే బిఆర్ఎస్ పార్టీ తరపున ఉద్యమాలు పోరాటాలు చేస్తామన్నారు. ఇప్పటకైనా మంత్రులు అధికారులు స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలన్నారు. దేశంలో మావోయిస్టులు ఆయుధాలు వదిలి చర్చలకు వస్తామని పిలుపునిచ్చారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నక్సలైట్లతో చర్చలు జరిపి,కక్షపూరిత ధోరణి లేకుండా వారి ప్రాణాలు కాపాడా లన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అరిబండి సురేష్ బాబు,దొండపాటి అప్పిరెడ్డి, చెన్నబోయిన సైదులు,చందమల్ల జయ బాబు,నాదెండ్ల శ్రీధర్, ఎల్లబోయిన లింగయ్య, రాపోల్ నవీన్, రామస్వామి, నాగరాజు, రాములు, నాగార్జున, హుస్సేన్, భరత్ , పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళతో మహిళలకు మెరుగైన వైద్య సేవలు

## డాక్టర్ విజయ్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం

**తుంగతుర్తి సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** ఆరోగ్య మహిళతో మహిళలకు వివిధ రోగాలకు సంబంధించిన అనారోగ్య సమస్యలను తొలి దశలోనే గుర్తించడం కోసం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ రూపొందించిందని వెలుగు పెల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ్ అన్నారు బుధవారం మండల పరిధిలోని వెలుగు పెల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో మహిళా ఆరోగ్య కార్యక్రమంలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు ఈ మేరకు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన రోగాలను గుర్తించి చికిత్స కోసం మెరుగైన ఆసుపత్రులకు తరలించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కార్యక్రమం చేపట్టిందన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు సంబంధించిన 8 రకాల వైద్య సేవలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు ఆరోగ్య మహిళా కార్యక్రమంలో ఎవరికైనా మెరుగైన వైద్యం అవసరమైతే సిఫారసు చేయడం ద్వారా పెద్ద ఆసుపత్రుల్లో సాయం



చేసేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు గ్రామంలోని ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండేందుకు తాము కృషి చేస్తున్నట్లు తెలిపారు. నేటి నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు మహిళలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పరీక్షలు. నేత్ర పరీక్షలు. రక్తహీనత పరీక్షలు. తదితర పరీక్షలన్నీ నిర్వహించనున్నట్లు తెలిపారు అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు పి స్వప్న. ఎస్కే . ఆఫ్రిన్. ఆశా వర్కర్లు కలమ్మ. సుజాత. జయమ్మ. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తుప్పరి ఏడు కొండల్‌కు ఎన్నారై కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం



**మర్రిగూడ, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)** మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన తుప్పరి ఏడుకొండలు మోడల్ స్కూల్లో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు వచ్చే కాసింత వేతనంలో కుటుంబాన్ని నెట్టు కు వస్తున్నాడు. ఉండడానికి చిన్న ఇల్లు తప్ప గుంట భూమిలేని నిరుపేద కుటుంబం కాస్త వచ్చిన జీవితంలో సంతోషంగా కుటుంబాన్ని దుపుతున్న సమయంలో అకస్మాత్తుగా అనారోగ్యానికి గురి అయ్యాడు ఆసుపత్రికి వెళితే పెద్ద పేగు కు రంధ్రం పడిందని రెండు ఆపరేషన్లు చేయాలని వైద్యులు తెలిపారు.మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన ఎన్నారై కుంభం శ్రీనివాస్ రెడ్డి కి చెరుకు లింగం గౌడ్ తెలియపరిచారు శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి 20వేల రూపాయలు హార్దిక సాయాన్ని లింగం గౌడ్ ద్వారా తుప్పరి ఏడుకొండలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పందుల రాములు గౌడ్. ఊరు పక్క నగేష్. గిరి యాదగిరి నాగరాజ్ పాల్గొన్నారు.

# భరోసా లేని జీపీ కార్మికుల జీవితాలు

- ◆ దుర్మార్గంగా వ్యవహరిస్తున్న పాలకులు ◆ గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి
- ◆ జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య

**కారేపల్లి, సెప్టంబర్17(జనంసాక్షి):** గ్రామపంచాయతీ కార్మికుల జీవీతాలు ప్రభుత్వ భరోసా కు నోచుకోవటం లేదని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా మహాసభ బుధవారం కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా హాజరైన చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ ప్రాణాలు పణంగా పెట్టి పంచాయతీ కార్మికులు ప్రజలకు ఆరోగ్య రక్షకులుగా పని చేస్తున్నారన్నారు. 1981 నుండి పంచాయతీ కార్మికులుగా పని చేస్తున్నా నేటికి పర్మినెంట్ కాని పరిస్థితి ఉందన్నారు. జీపి వర్కర్లను కనీసం కార్మికులుగా గుర్తించటం లేదని, ఈఎస్ఐ, పీఎఫ్, భీమా వంటి సౌకర్యాలు కల్పించకుండా పని చేయిస్తున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు పెంచినట్లు పెంచి మల్టీపర్పస్ విధానాన్ని తీసుకవచ్చి వెట్టిచాకిరికి మార్గం చూపిందన్నారు. ఎంపీడబ్ల్యా విధానంలో సమయాపాలన లేక సరైన, సకాలంలో వేతనాలు లేక కుటుంబాలు అవస్థలు పడుతున్నారనితెలిపారు. రాష్ట్రంలోని 92 వేల మంది పంచాయతీ వర్కర్లకు గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు ప్రతి నెల పస్ట్ తేదిన ఇస్తానని జనవరి-2024 మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి దానిని అమలు చేయటం లేదన్నారు. కార్మికుల సమస్యలపై మంత్రులకు విన్నవిస్తే







సానుకూలంగా స్పందించటమే తప్ప అమలుకు చొరవ చూపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్హత ఉన్న వర్కర్లకు పదోన్నతి, కనీస వేతనం రూ. 26 వేలు, ఉద్యోగ భద్రత, ఎంపీడబ్ల్యా విధానం రద్దు వంటి సమస్యలపై ఐక్య పోరాటాలకు కార్మికులు సిద్దం కావాలని కోరారు. మహాసభలలో కార్మికుల సమస్యలపై పోరాట కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్, బండ్ల అప్పిరెడ్డి, జిల్లా అధ్యక్షకార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కే.నాగరాజు, పెరుమళ్ల మోహన్‌రావు, నాయకులు కే.నరేంద్ర, బషీరుద్దీన్, ఎస్‌కె. హుస్సేన్, ఎస్.నాగేశ్వరరావు, కొండబోయిన నాగేశ్వరరావు, వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో రైల్వే కాంట్రాక్టర్ మృతి

## నివాళ్లు ఆర్పించిన మాజీ ఎమ్మెల్యే

**కారేపల్లి, సెప్టంబర్17(జనంసాక్షి) :** గుండెపోటుతో రైల్వే సబ్ కాంట్రాక్టర్ కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకు చెందిన గుగులోత్ వెంకట్రావు(52) మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృత దేహాన్ని బుధవారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ సందర్శించి నివాళ్లు ఆర్పించారు. మఅతుడి భార్య, కుమారులు అనిల్, బబ్లూ లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, డైరక్టర్ బాణోత్ హిరాలాల్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, ఏఎంసి మాజీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, నాయకులు అజ్మీర వీరన్న, బాణోత్ రాందాస్, భూక్య కిషన్, భూక్య మోతిలాల్, జర్పుల ప్రసాద్, హరిదాస్, వాంకుడోత్ విజయ్, భూక్య రాంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి సోసైటీలో ప్రజాపాలన దినోత్సవం

## సోసైటీ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ



**కారేపల్లి, సెప్టంబర్17(జనంసాక్షి) :** ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం కారేపల్లి సోసైటీలో నిర్వహించారు. సోసైటీ ఆవరణంలో జాతీయ జెండాను సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మరిన్ని సేవలు అందించటానికి సోసైటీ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీవో) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాని ద్వారా రైతులకు కావల్సిన పనిముట్లు అందుబాటులో ఉంచటం జరుగుతుందన్నారు. దీనిలో రైతులు రూ.2వేలు వాటాధనం చెల్లించి సభ్యులు చేరవచ్చన్నారు. సభ్యుల వాటాధనంకు సమానంగా కేంద్ర ప్రభుత్వం గ్రాంటు మంజూరు చేస్తుందన్నారు. వీటితో రైతులకు కావల్సిన వస్తువులను కొనుగోలు చేసి వాటిని తక్కువ అద్దెకు ఇవ్వటం జరుగుతుందన్నారు. దాని వచ్చిన పైకాన్ని వాటాదారులకు పంచటం జరుగుతుంని తెలిపారు. యూరియా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని దూర ప్రాంత రైతులకు గాంధీనగర్‌లో సేల్ పాయింట్‌ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మరిన్నిసేవలు అందించటానికి పాలకవర్గం అలోచన చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి బల్లు హనుమంతరావు, డైరక్టర్లు మర్సకట్ల రోషయ్య, దేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీనివాస్ స్టాప్ అసిస్టెంట్లు ఉండం సాంబశివరావు, దమ్మాలపాటి నాగేశ్వరరావు, ముండ్ల సురేష్, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మడెంపల్లిలో అధ్వనంగా అంతర్గతరహదారులు

## జీపీ లకు నిధులు విడుదలచేయాలని - సీపీఐ(ఎం)

**కారేపల్లి, సెప్టంబర్17(జనంసాక్షి) :** కారేపల్లి మండలం చిన్నమడెంపల్లి గ్రామపంచాయతీలో అంతర్గతరహదారులు అధ్వానంగా ఉన్నాయని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం చిన్నమడెంపల్లి పంచాయతీ, పెద్దమడెంపల్లిలో సమస్యలపై సర్వే నిర్వహించారు. ప్రధాన రహదారి తప్ప మిగతా రహదారులపై నడవలేని పరిస్థితి ఉంది. ప్రధాన రహదారి సీసీ రోడ్డు మూడునాళ్లకే బీటలు వారిపోయింది. రాత్రి సమయంలో వాహనదారులు రోడ్డు పగుళ్లలో చిక్కుకోని ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. ఈసందర్బంగా వజ్జా రామారావు మాట్లాడుతూ పంచాయతీలలో చిన్న పనులు చేయటానికి కూడా నిధులు లేక పారిశుధ్య పనులు



ఆగిపోయాయన్నారు. దీంతో రహదారులపై నీళ్లు నిలిచి దోమలకు నిలయాలుగా మారాయన్నారు. ప్రభుత్వం స్పందించి పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎజ్జు రత్నం, ఎర్రమళ్ల రాజు, దార్ల జయరాజు, దేవరాజు, ఎజ్జు భూషణం, ఠాకూరి రమేష్, ఎజ్జు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## గేటురేలకాయలపల్లి పోడు భూమిలో పత్తి ధ్వంసం

**కారేపల్లి, సెప్టంబర్17(జనంసాక్షి) :** కారేపల్లి మండలంలో గేటురేలకాయలపల్లి సమీపంలో ధర్మసోత్ సూర్యంకు చెందిన పోడు భూమిలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పత్తి పంటను ధ్వంసం చేశారు. ధర్మసోత్ సూర్యం పోడు భూమి రెండు ఎకరాలలో పత్తిపంటను సాగు చేశాడు. పత్తి పంట పూతకాతకు వచ్చింది. ఈక్రమంలో సూర్యం బుధవారం పోడు భూమి వెళ్ళి చూడగా పత్తి చేను పీకివేసి ఉండటంతో రైతు అందోళన చెందాడు. పంటకు రూ. వేలాది పెట్టుబడి పెట్టి కాతకు వస్తున్న దశలో పత్తిని పీకివేయటంతో రైతుకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ధ్వంసం అయిన పంట చేనును గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌బాబు, దారావత్ రవిలు



సందర్శించారు. పోడు భూమికి హక్కుపత్రం లేక పోవటం, పంట చేలో బూట్లు అచ్చులు ఉండటం తో ఫారెస్టు అధికారులు ధ్వంసం చేసి ఉంటారనే అనుమానంతో కారేపల్లి, ఇల్లందు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వగా తాము ఆప్రాంతానికి రాలేదని వారు తెల్పారు. పత్తిపంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.